


2014 డిసెంబర్ 17

## విధాత భోళానాధునితో ప్రియమైన పిల్లవాడు

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను బాబాకు ప్రియమైన పిల్లవాడిని, నాకు బాబాపై అపారమైన ప్రేమ ఉంది. నేను బాబా యొక్క వారసత్వానికి అధికారిని. ఇప్పుడు ఆ అధికారాన్ని బాబా ద్వారా పొందాలి. దీని కోసం నేను తీవ్ర పురుషార్థం చేయాలి.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్.. నేను ఎలా ఉన్నానో, అలా మీవాడిని. నాకు ఈ ఒక్క సంకల్పం తప్ప, ఇంకే అలోచన లేదు.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో... నేను విదాతయైన భోళానాదుడిని... నీ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి నేను సిద్ధంగా ఉన్నాను కావున భోళానాధునికి నీ భాగ్యపు రేఖలు తీర్చిదిద్దే అవకాశం ఇవ్వు. ఇప్పుడు స్వయం భగవంతుడు, దయార్ధహృధయుడై అతి ప్రేమతో నీ భాగ్యమును ఉన్నతముగా చేయలనుకుంటున్నారు. కావున, నీకు స్వర్గం లో ఏ పదవి కావాలంటే ఆ పదవి, అష్టరత్నాలు అలాగే 108 మాలలో కూడా రావచ్చు. స్వయం భగవంతుడు ఛాన్స్

నీకే ఇచ్చారు. అందువలన తక్కువ పదవితో త్రుప్తి చెందకు. గవ్వలతో త్రుప్తి చెందకు. భౌతిక సంబందాలు, భౌతిక ధనం ఇవన్నికుడా నేను నీకు ఇచ్చే మహల్స్ ముందు గవ్వలతో సమానం.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనం లో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా నేను వరదానాలను పొందుతున్నాను.

నీవు స్వయంతో సంతుష్టంగా ఉన్నావు. బాబా మరియు పరివారం నీతో సంతుష్టంగా ఉన్నారు. నీవు ఎక్కడికి వెళ్ళినా నీ సహజ యోగం, వాతవరణాన్ని శక్తివంతంగా తయారుచేస్తుంది. దీని వలన ఇతరులు బాబా యొక్క శ్రేష్టతను, దృష్టిని అర్ధం చేసుకొని పరివర్తన వైపు అడుగులు వేస్తున్నారు.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాత గా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాల తో బహుమతి రూపము లో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపం లో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబా కి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను

చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను.

నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.